ఆర్‌బిఐ/2007-08/119

డిబిఒడి.నెం.ఎల్ఇజి.బిసి.28/09.07.005/2007-08

ఆగస్టు 22, 2007

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు/ అఖిల భారత ఆర్థిక సంస్థలు

(ఆర్ఆర్‌బి లు మినహాయించి)

ఆర్యా,

**వడ్డీ వ్యాపారులు అనుసరించవలసిన సముచిత నియమావళి - రుణ ఒప్పంద పత్రం నకలు అందచేయడం గురించి**

మే 05, 2003న మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిబిఒడి.ఎల్ఇజి.నెం.బిసి.104/ 09.07.007/2002-03, వడ్డీ వ్యాపారులు అనుసరించవలసిన సముచిత విధానాల నియమావళిని రూపొందించే నిమిత్తం బ్యాంకులకు/ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలను జారీ చేయడమైనది.

2. పై సర్క్యులర్‌లోని పేరా నెం.2(ii)(సి) లో పేర్కొన్న నిబంధనలలో, రుణాన్ని మంజూరు చేసే ఆర్థిక సంస్థ మరియు రుణ స్వీకర్తల మధ్య కుదుర్చుకునే ఒప్పందం, బ్యాంకులు/ఆర్థిక సంస్థల ద్వారా కల్పించబడే రుణ సదుపాయాలను నియంత్రించే షరతులు, నిబంధనలు, ఇతర నోటీసులకు లోబడి, వ్రాతపూర్వకంగా ఉన్నదై, సంబంధిత అధికారిచే, అధికారికంగా ధ్రువీకరణ పొంది ఉండాలని, బ్యాంకులకు, ఆర్థిక సంస్థలకు సూచించాము. ఇంతేకాక, రుణ ఒప్పందపు ప్రతితో ఒప్పందంలో జతపరచినట్లుగా సూచించిన అన్ని పత్రాలు ఒక్కొక్క ప్రతి చొప్పున జతచేసి రుణస్వీకర్తకు అందచేయాలని, బ్యాంకులకు/ఆర్థిక సంస్థలకు సూచించడమయినది.

3. కొన్ని బ్యాంకులు, రుణ స్వీకర్తలు కోరిన తదుపరి మాత్రమే రుణ ఒప్పందపు ప్రతిని వారికి అందచేస్తున్నట్లుగా తెలియవచ్చింది. ఈ విషయంలో రుణ ఒప్పందపు ప్రతిని లేదా రుణ ఒప్పందంలో జతపరిచినట్లుగా పేర్కొన్న పత్రాలను

అందచేయకపోవడం అనేది, అనుచితవిధానంగా పరిగణించవలసి ఉంటుందని తెలియచేస్తూ, ఈ లోపం వల్ల బ్యాంకు మరియు వినియోగదారులకు రుణం మంజూరుకు సంబంధించిన నియమనిబంధనల పట్ల అవగాహన కొరవడి బ్యాంకుకు రుణ గ్రహీతకు మధ్య వివాదాలు ఏర్పడడానికి దారితీస్తుంది.

**4. రుణం మంజూరు చేసే సమయం/రుణాల పంపిణీ చేసే సందర్భంలో సంబంధిత రుణ స్వీకర్తలందరికీ, రుణ ఒప్పందపు ప్రతితో పాటుగా, రుణ ఒప్పందంలో పేర్కొన్న పత్రాలన్నిటినీ ఒక్కొక్క ప్రతి చొప్పున జతపరచి అందచేయవలసిందిగా బ్యాంకులు/ఆర్థిక సంస్థలకు సూచించడమైంది.**

మీ విశ్వాసపాత్రుడు

(ప్రశాంత్ శరణ్)

చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌ఛార్జి